
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..






epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 378 | హైదరాబాద్ | బుధవారం | 02 -10 - 2024 | పేజీలు: 8 | రూ.3/-

### తెలంగాణ ఆడబిడ్డలకు సీఎం రేవంత్
## బతుకమ్మ శుభాకాంక్షలు



**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:** తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని సీఎం ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం అన్నారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ అందరూ కలిసి పండుగను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, వారి కష్టాలను తొలగించాలని గౌరమ్మను సీఎం ప్రార్థించారు.

# తప్పుడు వాగ్దానాలతో తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

- 370 ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తామన్న పార్టీ మేలు చేస్తుందా
- కుటుంబాన్ని బలోపేతం చేసుకోవడమే దాని లక్ష్యం
- హర్యానా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



**తెలంగాణవీణ/చండీగఢ్,అక్టోబర్1:**హస్తం పార్టీ అన్ని తప్పుడు వాగ్దానాలే చేస్తుంటుందని కాంగ్రెస్ పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాల్వాల్‌లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ప్రధాని ప్రతిపక్షంపై నిప్పులు చెరిగారు. దేశం కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ కాంగ్రెస్ వ్యతిరేకించింది. అయోధ్య నిర్మాణంలోనూ అడ్డు చెప్పింది. జమ్మూకశ్మీర్‌లో పూర్తి స్థాయిలో రాజ్యాంగాన్ని అమలు చేయడాన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్, విధాన సభల్లో మహిళలకు రిజర్వేషన్లను నిరాకరించింది. కాంగ్రెస్.. దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది. కానీ, తమ కుటుంబాన్ని మరింత బలోపేతం చేయడానికి శ్రమించిందని కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల్లోని దేశభక్తిని నాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ప్రజల్లో యూనిటీ ఎంత బలంగా ఉంటే.. కాంగ్రెస్ గెలుపు కూడా అంతే

వివరాలు 2లో



## నేటి నుంచి విద్యాసంస్థలకు దసరా పండగ సెలవులు...

**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:** నేటి నుంచి వరుస సెలవులుతెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులకు గుడ్ న్యూస్. బుధవారం నుంచి వరుస సెలవులు రానున్నాయి. అక్టోబర్ రెండున గాంధీ జయంతి, మూడవ తేదీ నుంచి ఏపీ, తెలంగాణలో దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. ఏపీలో ఈ నెల (13) వరకు దసరా సెలవులు ఉండగా.. తెలంగాణలో ఈ నెల (14) వరకు సెలవులు ఉండనున్నాయి. తిరిగి ఏపీలో (14)న, తెలంగాణలో (15)న స్కూళ్లు రీఓపెన్ కానున్నాయి.

### మూసీ ప్రక్షాళన
# పేరుతో లూటీ

- మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్
- ఎమ్మెల్యేలతో కలసి అంబర్‌పేటలో పర్యటన
- బాధితులకు భరోసా ఇచ్చిన బిఆర్ఎస్ నేతలు



**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:** మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుతరోనని ప్రజలు ఆవేదనలో ఉన్నారని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్,

వివరాలు 2లో

### మూసీ ఇళ్ల కూల్చివేత
# మొదలు

- ఖాళీ చేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం
- పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు
- ఖాళీ చేసిన వారిని డబుల్ ఇళ్లకు తరలింపు



2లో

## ముగిసిన బిజెపి రైతుదీక్ష

- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నేతల మండిపాటు



**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:**సోమవారం ఇందిరా పార్క్‌లో బీజేపీ చేపట్టిన 24 గంటల రైతు హామీల సాధన దీక్ష ముగిసింది. సోమవారం రాత్రి దీక్ష శిబిరంలోనే నిద్రపోయిన బీజేపీ నేతలు తిరిగి మంగళవారం ఉదయం దీక్ష ప్రారంభించారు. 24 గంటలపాటు సాగిన ఈ దీక్షలో పాల్గొన్న బీజేపీ కీలక నేతలు.. ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ క్రమంలో బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వ్యవసాయ శాఖ మంత్రికి వయసు అయిపోయిందని, ప్రభుత్వాన్ని మేల్కొలిపేలా దీక్ష సాగిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో గిట్టుబాటు ధర లు ఎంత ఉన్నాయి... మోదీ హయాం లో రైతు గిట్టుబాటు ధరలు ఎలా పెరిగాయో కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు పచ్చి మోసాలు గా మిగిలి పోయాయని, ఈ దీక్షలు ప్రతి జిల్లా కు విస్తరించాలని పిలుపునిచ్చారు. డబ్బునోళ్ల దగ్గర వసూళ్ల కోసమే హైడ్రా ను ఏర్పాటు చేశారని మండిపడ్డారు అరవింద్. కాంగ్రెస్ నాయకులు రైతులు,

వివరాలు 2లో

### పలు రాష్ట్రాలకు కేంద్రం
## వరద సాయం

- ఏపికి రూ.1,036 కోట్లు..

తెలంగాణకు రూ.416.80 కోట్లు..



**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,అక్టోబర్1:** దేశ వ్యాప్తంగా వరద ప్రభావిత ప్రాంతాలకు కేంద్ర హోం శాఖ రూ.5,858.60 కోట్లు విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ వాటాలో భాగంగా స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్‌డీఆర్ఎఫ్), నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్‌డీఆర్ఎఫ్) అడ్వాన్స్ నుంచి 14 రాష్ట్రాలకు ఈ మేరకు హోంశాఖ నిధులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందాలు.. నష్టాన్ని అంచనా వేస్తూ ఇచ్చిన నివేదిక మేరకు తక్షణసాయంగా ఈ నిధులు కేటాయించింది. కేంద్ర బృందాల నుంచి పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని నిధులు మంజూరు చేయనున్నట్లు హోం శాఖ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,036 కోట్లు, తెలంగాణకు రూ.416.80 కోట్లు మంజూరు చేసింది. అత్యధికంగా మహారాష్ట్రకు 1,492 కోట్ల వరద సాయం ప్రకటించింది.

## శాసనమండలి చీఫ్ విప్‌గా మహేందర్ రెడ్డి



2లో

### హైదరాబాద్‌లో మరోమారు
## భారీ వర్షం





## నేటి నుండి బతుకమ్మ సంబరాలు..

**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:**రంగురంగుల పూలను శిఖరంగా పేర్చి ఆ పైన గౌరమ్మను ఉంచి.. మహిళలంతా కలిసి ఆనందంగా చేసుకునే పండుగే బతుకమ్మ. రేపటి నుంచి మహిళలు రోజుకో విధమైన బతుక మ్మలను పేర్చి చెరువుల్లో నిమజ్జనం చేస్తుంటారు. రేపు అమా వాస్య కావడంతో ఎంగిలి పూల బతుకమ్మను పేర్చనున్నారు. మరుసటి రోజు నుంచి అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానే బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నెముద్దల బతుకమ్మ చివరగా సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి.

## కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదు

2లో



## తప్పుడు వాగ్దానాలతో తప్పదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

అసాధ్యం అని భావిస్తోంది. అందుకే దేశభక్తుల ఐక్యతను నాశనం చేసేందుకు ఆ పార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. రాష్ట్రంలో భాజపా పదేళ్లుగా అధికారంలో ఉందని, ఇక ప్రజలు తమకు అధికారం అప్పగిస్తారని కాంగ్రెస్ భావిస్తోంది. గతంలో మధ్యప్రదేశ్ విషయంలోనూ అపోహ పడింది. కాంగ్రెస్ తప్పుడు వాగ్దానాలు చేస్తోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ ఇదే చేసింది. హరియాణాలోనూ తన వ్యూహాన్ని అమలు చేయాలని చూస్తోంది. వారి కుట్రను మనమంతా భగ్నం చేయాలని మోదీ పేర్కొన్నారు. కేంద్రం రద్దు చేసిన ఆర్టికల్ 370ని తిరిగి తీసుకు వస్తామని కాంగ్రెస్ చెబుతోంది. కానీ, పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని (పీవోకే) వెనక్కి తీసుకొస్తామని ఎన్నడైనా చెప్పిందా..? పాకిస్థాన్‌కు మద్దతుగా ఉండే ఆ పార్టీ.. హరియాణా ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించగలదా..? అని ప్రశ్నించారు. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆయా పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఎన్ని కలకుకొద్ది సమయమే ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.

## మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ

(మొదటి పేజీ తరువాయి)

సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసిన వారిపై సీఎం పగపట్టారన్నారు. గరీబోళ్లంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నరని, వాళ్ల బతుకులను ఆగం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. మూసీమే లూటో.. దిల్లీ మే బాంటో అనేది కాంగ్రెస్ నినాదమని విమర్శించారు. మీ ఇండ్ల మీదకు బుల్డోజర్ వస్తే కంటె అడ్డుపెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కాదు.. ఆయన తాత వచ్చినా ఏమీ చేయలేరన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బులతో మూసీ ప్రక్షాళన చేపట్టారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంత వాసులను అడవిలోకి పంపుతున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కడతామంటూ కూల్చుతున్నారని చెప్పారు. పేదల ఇళ్లు కూల్చుతుంటే ఈ ప్రాంత ఎంపీ ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్ొ ండ్డి ఇద్దరూ కూడపలుక్కున్నారా? అని అడిగారు. పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడని అన్నారు. రేవంత్ రెడ్డి నీవు మొగోడివైతే నీవు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బ్రోకర్లు విడగెట్టే ప్రయత్నం చేస్తాం ని, మన హక్కులను లాక్కునే హక్కు ఎవరికీ లేదన్నారు. మీకోసం బీఆర్ఎస్ తరఫున కోర్టులో కొట్లాడుతామని భరోసానిచ్చారు.

### మూసీలో గోదావరి నీళ్లు పారిస్తాం: మంత్రి కోమటిరెడ్డి

**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:** మూసీ నదిని ప్రక్షాళన చేసి గోదావరి జలాలు తీసుకురావాలనేది తమ ప్రభుత్వ ఉద్దేశం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మల్లన్నసాగర్ జలాశయం నుంచి మూసీకి నీటిని తరలిస్తామన్నారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, గత ప్రభుత్వం మూసీని ఎందుకు ప్రక్షాళన చేయలేదని ప్రశ్నించారు. గతంలో మూసీ ప్రక్షాళన కోసం తెచ్చిన రూ.1,000 కోట్ల అప్పు ఎందుకోసం ఖర్చు చేశారని నిలదీశారు.

## హైదరాబాద్లో 'డీజే'పై నిషేధం

**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:** నగరంలో నిర్వహించే ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ను నిషేధిస్తూ నగర పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. డీజే సౌండ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నామని డయిల్ 100కు ఫిర్యాదులు పెరగడంతో పోలీసు శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. డీజేల అంశంపై ఇటీవల బంజారాహిల్స్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో నగర కొత్వాల్ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. బల్దియా కమిషనర్ ఆమ్రపాలి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, రాజాసింగ్, పాషాఖాద్రీ, ఎంపీ అనిల్కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాచకొండ సీపీ సుధీర్బాబు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. సీవీ ఆనంద్ డీజేలపై నియంత్రణ అవసరాన్ని వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెండేళ్లుగా డీజేలతో పెద్దయెత్తున నిబంధనల ఉల్లంఘన జరుగుతోందని, ఈసారి శృతిమించి జరిగిందని, సీఎం రేవంత్రెడ్డి సైతం దీన్ని గమనించి ఆరా తీశారని సీవీ ఆనంద్ అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఇక నుంచి చర్యలు తీసుకుంటామన్నారు.

## నా భార్య నిర్ణయం ఆశ్చర్యపరిచింది : సీఎం సిద్ధరామయ్య



**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:** తనకు కేటాయించిన 14 ప్లాట్లను ముడాకు తిరిగిచ్చేయాలన్న తన భార్య నిర్ణయం ఆశ్చర్య పరిచిందని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అన్నారు. కుటుంబానికే పరిమితమైన ఆమె ప్రతిపక్షాల కుట్రతో మానసిక క్షోభ అనుభవిస్తోందని తెలిపారు. 'తల వంచకుండా అన్యాయానికి ఎదురెళ్లడమే నా మార్గం. కానీ నాపై జరిగిన రాజకీయ కుట్రతో ఆమె ఆవేదన చెందింది. ప్లాట్లను తిరిగివ్వాలని నిర్ణయించుకుంది. ఆమె మానసిక వేదన బాధాకరం' అని పేర్కొన్నారు.

# మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

- ఖాళీ చేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం
- పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు
- ఖాళీ చేసిన వారిని డబుల్ ఇళ్లకు తరలింపు



**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:** మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరీవాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు. ఈ కూల్చివేతలపై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. మా ఇళ్లు కూల్చడానికి మీరు ఎవరు..? ఇళ్లు కూల్చి ఇక్కడ పార్కులు కడతారా..? అని ప్రశ్నించారు. కాగా.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై గుర్తులు వేశారు. కాగా... ఇటీవల మూసీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై పెద్ద అక్షరాలతో పెయింట్ వేసిన విషయం తెలిసిందే. అయితే తమ ఇళ్లను కూల్చి వేస్తారంటూ ఆందోళన చెందిన స్థానిక ప్రజలను అధికారులపై తిరగబడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు భారీ పోలీసులు భద్రత నడుమ రెవెన్యూ అధికారులు ఇళ్లపై మార్క్ వేశారు. ప్రస్తుతం మరికొన్ని ప్రాంతాల్లో కూడా మార్క్ సర్వే ను అధికారులు కొనసాగిస్తున్నారు. పోలీసు భద్రత మధ్యే ఈ సర్వే సాగుతోంది. కూల్చివేయాల్సిన ఇళ్లకు అధికారులు మార్క్ వేస్తున్నారు. అక్కడి ప్రజలు ఇళ్లు ఖాళీ చేసిన వెంటనే అధికారులు ఆ ఇళ్లను కూల్చివేయనున్నారు.

## ముగిసిన బిజెపి రైతుదీక్ష

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు, యువత, ఎన్నారై లను మోసం చేసి జేబులు నింపుకున్నారని అన్నారు. కాళేశ్వరం నీరు ఎత్తి పోసిన నీరు మారేందుకు ఒక్క కిలోమీటర్ కాలువ తీయలేదని అన్నారు. అవినీతి కోసమే కాంగ్రెస్, బీఆర్ఎస్ లు పనిచేశాయని అన్నారు. కేసీఆర్ కు పోరగాళ్ళు ఎవరైనా ఓటేస్తారా అని ఎద్దేవా చేశారు. ఈ దీక్షలో పాల్గొన్న బీజేఎల్పీ నేత యేలేటి మహేశ్వర వంటి నేతలు కూడా ప్రభుత్వంపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గజినీలా ఇచ్చిన హామీలు మర్చిపోతున్నారని అన్నారు. ఇక్కడ డబ్బులు వసూలు చేసి ఢిల్లీకి కప్పం కడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా 8 నుంచి 9శాతం ట్యాక్స్ వసూలు చేస్తున్నారని అన్నారు.

## సరూర్ నగర్‌లో ఒకే ఇంట్లో ఐదుగురు ఆత్మహత్యాయత్నం

**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:** ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన సరూర్ నగర్?లో చోటుచేసుకుంది. సోమవారం రాత్రి సరూర్ నగర్? పోలీస్ స్టేషన్ పరిధిలోని కోదండరాం నగర్ లో వి వెంకటేశ్వర ప్రసాద్ అనే వ్యక్తి తన భార్య, పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. అయితే, ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో తన భార్య లత, ముగ్గురు కుమారులతో కలిసి వెంకటేశ్వర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. స్థానికుల సమాచారంతో హుటాహుటినా సంఘటనాస్థలానికి చేరుకున్న సరూర్ నగర్ పోలీసులు కుటుంబం మొత్తాన్ని వైద్య చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, చికిత్స చేయిస్తున్నారు. ప్రస్తుతం ఎవరి ప్రాణాలకు ప్రమాదం లేకపోవడంతో అంత ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు సరూర్ నగర్ పోలీసులు.

## రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతి

**తెలంగాణవీణ/ఖమ్మం,అక్టోబర్1:** ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భాగ్యనగర్ ఆంజనేయ స్వామి దేవాలయం బొడ్రాస్ కుంట వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందారు. ఈ ప్రమాదంతో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. గుంపుకు చెందిన ఉండం సూర్యనారాయణ (55), ఉండం సుగుణ(45) అనే దంపతులు ఇల్లందు నుండి టూ వీలర్ పై కారేపల్లి వైపు వస్తుండగా, ఆలియా తండా గ్రామానికి చెందిన డీజే రాజు, సోలార్ ఎ÷–లాంట్ లో పనిచేస్తున్న ఆంధ్ర ఇంజనీర్ కారేపల్లి వైపు నుండి ఇల్లందు వెళ్తుండగా బొడ్రాస్ కుంట వద్ద ఎదురెదురుగా రెండు టూ వీలర్లు ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందారు. డిజె రాజు పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు ఉండం సూర్యనారాయణ, ఉండం సుగణ, ఆంధ్ర ఇంజనీర్ వెంకటేష్(36 )గా గుర్తించారు.

## కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదు

### - బిజెపి దీక్షలో మండిపడ్డ ఎంపి ఈటెల రాజేందర్



**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:** మాట వినని వాడు సైకో అవుతాడు.. ప్రజలను ఏడిపించి .. సంతోషించే వాడు శాడిస్ట్ అవుతాడని అంటూ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. నగరంలోని ఇందిరాపార్క్ వద్ద 24 గంటలుగా బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ నిరంతర దీక్ష చేస్తున్నారు. ఈ సందర్భంగా మాల్కజ్‌గిరి ఎంపీ ఈటెల మాట్లాడుతూ.. కాంగ్రెస్ తాట తీసే శక్తి ప్రజలకు, రైతులకు ఉంటుందన్నారు. ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదని హెచ్చరించారు. మీ అంతరాత్మ సాక్షిగా ఏది అనిపిస్తే అది చెప్పండి. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన చిలుక పలుకులు మాట్లాడితే మీ గౌరవం పోతుందని మంత్రి తుమ్మలను ఉద్దేశించి హితవుపలికారు. ప్రభుత్వం ఇస్తా అన్న 2 లక్షల రూపాయలు రైతుల అకౌంట్‌లో వేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తరహాలోనే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెడతారన్నారు. రెండు మూడు రోజుల్లో రింగ్ రోడ్డు వద్ద ధర్నా చేస్తామన్నారు. సాక్షాత్తు హైకోర్టు హైడ్రాపై మొట్టికాయలు వేసిందని.. అవి వేసింది హైడ్రాపై కాదు నేరుగా సీఎం రేవంత్ రెడ్డికి వేసిందంటూ వ్యాఖ్యలు చేశారు. కోర్టు వ్యాఖ్యలతో అయినా రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న. ప్రజలు నీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయం అంటూ ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పైసలు ఎలా సంపాదించాలి అనే ద్యాసనే ఉందంటూ విమర్శలు గుప్పించారు. లిక్కర్ స్కామ్‌లు చేసి జైళ్లల్లోకి వెళ్లారన్నారు. కేసీఆర్ శకం ముగిసిందని.. కామెంట్స్ చేశారు. కేటీఆర్, కవితల మోసం చూసి ఎవ్వరూ కూడా ఓటు వేయరన్నారు.

## రుణమాఫీపై అబద్ధాల ప్రచారం

### - విపక్షాల తీరుపై మండిపడ్డ తుమ్మల



**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు రుణమాఫీ చేశామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మూడు విడతల్లో రూ.18వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని చెప్పారు. అయితే నిజాలను పక్కన పె÷–టి అదేపనిగా కొందరు విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. గత ప్రభుత్వం ఉంచిన రైతుబంధు బకాయిలు రూ.7,656కోట్లు కూడా వేశామన్నారు. విపక్షాల విమర్శలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తుమ్మల మాట్లాడారు. రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వానికి విపక్ష నేతలు సహకరించకపోగా.. విమర్శిస్తున్నారు. 42లక్షల మందికి రుణమాఫీ చేశామని ఎప్పుడూ చెప్పలేదు. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టినవి లెక్కలోకి తీసుకోవాలని సీఎం చెప్పారు. పంటరుణాలు తీసుకున్న 42లక్షల మంది రైతుల వివరాలను బ్యాంకర్లు ఇచ్చారు. వారికి 31వేల కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉంది. రుణమాఫీ కాని వారి వివరాలు పంపాలని అడుగుతున్నాం. ఒకే నెలలో 22లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమ చేశాం. రూ.2లక్షలకు పైగా రుణం ఉన్న వారికి రూ.2లక్షలు వేస్తామని చెప్పాం. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలనే దుర్బుద్ధితో ఆరోపణలు చేస్తున్నారు. రైతుల పట్ల ఆయా పార్టీల నేతలకు ఉన్న అక్కసు అర్థమవుతోంది. పదేళ్లు పాలించిన పార్టీ నేతలు కూడా రుణమాఫీని విమర్శిస్తున్నారని తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

### - రోడ్లపై నీళ్లు నిలవడంతో వాహనదారులకు ఇక్కట్లు



**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్1:** నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రహదారులు జలమయంకావడంతో వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగాయి. పంజాగుట్ట, బేగంపేట, కూకట్‌పల్లి, మూసాపేట్, నిజాంపేట్ ప్రాంతాల్లో ఏకధాటిగా వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఎస్ ఆర్ నగర్, ఎర్రగడ్డ, ఈఎస్ఐ, సెక్రటేరియట్, ట్యాంక్ బండ్, హిమాయత్ నగర్, బషీర్ బాగ్, అబిడ్స్, నాంపల్లి, కోఠి ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లపై నీరు నిలిచింది. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పంజాగుట్ట–అమీర్‌పేట రహదారి చెరువును తలపించేలా వరద నీటితో నిండిపోయింది.

## శాసనమండలి చీఫ్ విప్‌గా మహేందర్ రెడ్డి

### - 4న విప్‌గా బాధ్యతలు స్వీకరణ



**తెలంగాణవీణ/వికారాబాద్,అక్టోబర్1:** పార్లమెంటు ఎన్నికలకు ముందుగానే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి శాసనమండలి చీఫ్ విప్‌గా బాధ్యతలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి మహేందర్‌రెడ్డి విప్‌గా బాధ్యతలు చేపట్టలేదు. అయితే బుధవారం పితృపక్షం అమావాస్య ముగియనుండడంతో ఈనెల 4న విప్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, శాసన మండలి స్పీకర్‌కు సమాచారం ఇవ్వడంతో మహేందర్ రెడ్డికి పైలెట్, ఎస్కార్ట్ వాహనాలను కేటాయించారు. వీటితో పాటు 8మంది ఎస్కార్ట్ సిబ్బందిని కూడా కేటాయించారు. కేటాయించిన వాహనాలు పాతవిగా ఉండడంతో వాటి స్థానంలో కొత్త వాటిని కేటాయించాలని ఎమ్మెల్సీ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి లేఖను కూడా పంపారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత మహేందర్‌రెడ్డిని ప్రోటోకాల్ పరిధిలోకి తీసుకు వచ్చి రంగారెడ్డి లేదా వికారాబాద్ జిల్లా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ఇటీవల తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం రోజు మహేందర్‌రెడ్డికి మేడ్చల్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి అక్కడ జాతీయ జెండాను ఎగురవేసే అవకాశం కల్పించింది.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# యాదవులకు మార్గ దర్శకులు కూరాకుల నాగ భూషణం యాదవ్

## • యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బొల్ల చంద్ర మౌళి యాదవ్

**తెలంగాణవీణ/వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 1:** వరంగల్ జిల్లా కేంద్రం కాశీ బుగ్గలో యాదవ ముఖ్య నాయకుల సమా వేశంలో బోల్ల చంద్రమౌళి యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో యాదవులు గొర్రెలు మేకలు గేదెలు పెంచుతూ.. సమాజానికి దూరంగా ఉంటూనే సమాజానికి పాలు,పెరుగు,మాంసం అందిస్తూ సేవలు అందిస్తూ విద్య ఉద్యోగాలు రాజకీయాలకు దూరంగా ఉండటం మంచిది కాదు అని భావించిన నాగ భూషణం యాదవ్ విద్య ద్వారానే సామాజిక జ్ఞానం అందుతుందని, భావించి భావితరాల భవిషత్తు కోసం ఖమ్మం యాదవ యువత కోసం యాదవ భవన్ నిర్మించి పేద కుటుంబాల విద్యార్థులు చదువు కోవడానికని, ఉచితంగా హాస్టల్ వసతి గ్రంధాలయం ఏర్పాటు చేసి భావితరాల యాదవ విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక అమలు చేసిన మార్గ దర్శకులు కూ రాకుల నాగభూషణం యాదవ్



అని బొల్ల చంద్ర మౌళి యాదవ్ కొనియాడారు. నాగ భూషణం యాదవ్ నిర్మించిన యాదవ భవనంను చూసి కొంత మంది మేధావులు ఆశ్చర్య పోయారు. వరంగల్లో 11 ఏళ్లు దాటిన యాదవ హాస్టల్ కోసం కార్యాచరణ అమలు చేయక పోవడమే కాకుండా యాదవ మేధావి నంటూ యాదవులను మోసం చేయడం దుర్మార్గమైన చర్య గా అభివర్ణించారు. ట్రస్ట్ చైర్మన్ మేధావి నని చెప్పు కూనే వ్యక్తులు యాదవ భవన్ నిర్మించి కూరాకుల నాగ భూషణం యాదవ్ ను ఆదర్శం గా తీసుకోవాలని వారు కోరారు.

---

# బిఆర్ఎస్ పార్టీ సమస్య కాదు రైతుల సమస్య..

**తెలంగాణవీణ/పెద్దపల్లి:** జిల్లా సంబంధించిన దాదాపు లక్షమంది రైతులకు రుణమాఫీ కాలేదో చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ అందుబాటులో లేకపోవడం తో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ ని కలిసి జిల్లా రైతుల ఆవేదనను వ్యక్తం చేసి, ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని వినతి పత్రాన్ని మాజీ మంత్రి కొప్పులఈశ్వర్ అందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ పాల్గొన్నారు..!ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ దాదాపుగా జిల్లా మొత్తం మీద రుణమాఫీ కావలసిన రైతుల సంఖ్య 1 లక్ష 52 వేల 184 కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది 51,393 మంది రైతులకు రుణమాఫీ కావలసి ఉంది, పెద్దపల్లి జిల్లా లోనే కానీ రేవంత్ రెడ్డి ఖమ్మం లో మీటింగ్ పెట్టి ఏమన్నాడు..! రాష్ట్రంలో మొత్తం మంది రైతులకు రుణమాఫీ జరిగిపోయింది..! మా ప్రభుత్వం గొప్పగా చేసినమని స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పై ఇప్పుడు లెక్కకు లేని ఆంక్షలు పెడుతోందని అన్నారు..!ఇది ఈ పెద్దపల్లి జిల్లా కు సంబంధించిన విషయం కాదు..! రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించింది 49 లక్షల మందికి ఎంతమందికి ఇచ్చింద్రు రుణమాఫీ 23 లక్షల 25 వేల మంది ఇచ్చింద్రు..! మిగిలిన రైతుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు?కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు గడుస్తోంది.. ఒక్క స్కీం అయిన సరిగా అమలు



జరగడం లేదు గుర్తు చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు ఇచ్చే 2500, ముసలవ్వలకు ఇచ్చే 4 వేలు, 500 రూపాయల బోనస్, కళ్యాణ లక్ష్మీ తులం బంగారం, ఇవన్నీ ఎక్కడికి పోతాయి..!అన్ని మాయ మాటలు, దొంగ మాటలు, దగుల్బాజీ మాటలు, ఒక వైపు హైడ్రా పేరు మీద హైదరాబాద్ ను కూర్చుంటున్నారు, సీఎంకి దయాకరుణ లేదు.ఆనాడు ఈ సీఎం నువ్వే చెప్పావు కదా ఒక నిర్మాణాన్ని కూలగొట్టే ముందు దానికి చట్టాలు ఉన్నాయి. ఒకవేల రెగ్యులరైజ్ చేయాలనుకుంటే కూడా చేయవచ్చు అని చెప్పావు కదా అని ఈశ్వర్ గుర్తుచేశారు ఇప్పుడు వేరే దేశం ఇంకో దేశం పై దాడి చేసినట్లు దొంగల్లాగా తెల్లవారుజామున ఎవరు లేని సమయంలో హైడ్రా పేరు తో ఇండ్లను కూల కొడుతున్నావు ఇదో నీకు న్యాయమా..? నీ తప్పుడు నిర్ణయాల వల్ల ఎన్ని కుటుంబాలు రోడ్డున పడ్డారు లక్షల మంది ఆవేదనలు వినపడటం లేదా అని ప్రశ్నించారు.10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఇలాంటి పరిస్థితి ఉందా..సిఎం 23 సార్లు డిల్లీ పోయచ్చింద్రు.. ఈరోజు కూడా డిల్లీ లోనే ఉన్నాడు ఏం సాందించిండో తెలియదు..?కెసిఆర్ చెప్పింద్రు మోసపోతే గోస పడతరని, కాని ఎవరు నమ్మలేదు కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ఓటు వేస్తిరి..!ఇప్పుడు రాష్ట్రంలో అస్తవ్యస్తమైన పరిపాలన నడుస్తోందన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో రెసిడెన్షియల్ హాస్టల్లు నాష్టమైపోయాయి.. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అందాకారం అయిపోయింది.ఆసుపత్రి పోతే మందులు లేవు.. కెసిఆర్ పాలనలో ప్రసవాలు 80 శాతం ప్రభుత్వం ఆసుపత్రిలో జరిగాయి.. ఈరోజు 33 శాతానికి తగ్గిపోయాయని అన్నారు.ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజలే చూసి భయపడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నది..!ఈ రాష్ట్రంలో దుర్మార్గమైన పాలనా కొనసాగుతున్నది. దీనికి చరమగీతం పాడాలంటే తప్పకుండా రైతు లోకమంతా ఏకం కావాలి.ఇది బిఆర్ఎస్ పార్టీ సమస్య కాదు, ఇది లక్షల మంది రైతుల సమస్య.. ఈ రాష్ట్టలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజల సమస్య కాబట్టి ఈ దుర్మార్గమైన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ఇది అంతం కాదు ఆరంభం అని కొప్పుల సీఎం ని హెచ్చరించారు.రైతు ఏడ్చినా రాజ్యం ఎన్నడూ కూడా బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓ పాపకారి ప్రభుత్వం అని ప్రజలకు తెలిసిపోయింది.సీఎం కి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా రైతులకు న్యాయం చేయాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేసారు..

---

# పట్టబద్రులారా ఓటు నమోదు చేసుకోండి

**తెలంగాణవీణ/మంథని, అక్టోబర్ 1:**పట్టభద్రులందరు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటు నమోదు చేసుకోవాలని, తెలంగాణ మెడికల్ కౌన్సిలర్ మేంబర్, ఆర్ కే హాస్పిటల్ చైర్మన్ బండారు రాజ్ కుమార్ అన్నారు.మంగళవారం రోజున, మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన, విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,కరీంనగర్,ఆదిలాబాద్,మెదక్, నిజామాబాద్ జిల్లాలోని డిగ్రీ చదువుకున్నటువంటి వారు, రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఇప్పుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఇటీవలే తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోర్స్, సంస్థను కొండగట్టు అంజన్న పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని,సంస్థ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఐదు లక్షల ఓటర్ల ఎన్రోల్మెంటును చేయడమే లక్ష్యమని ,తెలంగాణ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నామని,ఓటు వేయాలంటే ఓటు హక్కును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ సందర్భంగా మంథనిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, డిగ్రీ చదువుకున్న పట్టభద్రులకు మూడు సంవత్సరాలు పూర్తయిన వారు ఆఫ్లైన్, ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చని డిగ్రీ సర్టిఫికెట్ ,ఆధార్ కార్డు ,ఫోటో, ఫోన్ నెంబరు ,ఈమెయిల్ ఐడి ,జతపరిచి ఎమ్మార్వో ఆఫీస్ లో ఇవ్వాల్సి ఉంటుందని, వచ్చే సంవత్సరం జరిగే ఎమ్మెల్సీ ఎలక్షన్లకు, ఐదు లక్షల కొత్త ఓటర్లను అందించడమే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నామని ,ఓటింగ్ నమోదు చేసుకొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఈ విధంగా సందర్భంగా పిలుపునిచ్చారు..




# మహాలక్ష్మి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**తెలంగాణవీణ/మంథని,అక్టోబర్ 1:**దసరా పండుగను పురస్కరించుకొని, స్థానిక శ్రీమహాలక్ష్మి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను, ఈనెల3 తేదీ నుంచి, 10వ తేదీ వరకు నిర్వహించినట్లు ఎండోమెంట్ ఈవో రాజ్ కుమార్, ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ లు మంగళవారం తెలిపారు. ఈనెల 3న వేదోత్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు కొనసాగుతాయన్నారు. ఈనెల 9న చక్రి భజన,10వ తేదీ గోపాల కల్వలు, రాత్రి దుర్గా జననం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 9 రోజులపాటు నిరంతరాయంగా భజన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు..

# మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన

**తెలంగాణవీణ/మహాదేవపూర్, 1:** బుధవారం రోజున ఉదయం 8-00 గంటలకు మాహాదేవ్ పూర్ లో, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ప్రభుత్వ వైద్యశాల ముందు ప్రారంభోత్సవం చేయనున్నారు. బుధవారం ఉదయం 9-00 గంటలకు కాటారం మండలంలో, కాటారం భూపాల్ పల్లి హైవేపై ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం చేయనున్నారు. ఉదయం 10 గంటలకు గాంధీ జయంతి సందర్భంగా కాటారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని కాటారం హైవేపై మంత్రి శ్రీధర్ బాబు,చేతుల మీదుగా ఆవిష్కరణ చేయనున్నారు.మధ్యాహ్నం 1 గంటలకు మంథని శివ కిరణ్ గార్డెన్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 4 మండలాల అంగన్ వాడిలకు సంబంధించిన పోషణ,మహా కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఇందిరా మహిళా శక్తి పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు..



# ఫోటోలు, వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం



**తెలంగాణవీణ/రామగిరి:** రామగిరి మండలం ఫోటోలు, వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది.నూతన కార్యవర్గ అధ్యక్షులుగా వర్మ శీను,ఉపాధ్యక్షుడు బైరి బాపు, ప్రధాన కార్యదర్శి సహస్ర స్టూడియో మహేష్,కోశాధికారి వెన్నెల స్టూడియో ప్రేమ్ కుమార్ గా రామగిరి మండల ఫోటోగ్రాఫర్ లు ఎన్నుకోవడం జరిగింది. మా ఎన్నికకు సహకరి ంచిన మండల ఫోటోగ్రాఫర్స్కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ధూంధాంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**తెలంగాణవీణ/తార్నాక:** ఐఎస్ఓ జూనియర్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ధూమ్ ధామ్ గా జరిగాయి. మంగళవారం ప్రశాంత్ నగర్ రైల్వే క్వార్టర్స్ లోని రైల్వే ఫంక్షన్లో ఐఎస్ఓ కళాశాల చైర్మన్ వెంకటస్వామి, డైరెక్టర్ వినోద వెంకటస్వామి సహకారంతో ప్రిన్సిపాల్ ఉమా సూచన మేరకు ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో విద్యార్థులు ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంతో చక్కగా అలరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే వేడుకల సందర్భంగా తోటి విద్యార్థులతో స్నేహభావం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ మనోహర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రదీప, వైస్ ప్రిన్సిపాల్ రాజశ్రీ, దివ్య, ఫ్యాకల్టీ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**తెలంగాణవీణ/మంథని, అక్టోబర్1:** మంథని పట్టణంలో, కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ లో, ముందస్తు బతుకమ్మ సంబరాలను,మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి,ముఖ్యఅతిథిగా హాజరైన,మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమాదేవి, శ్రీరామ్ బట్ల సంతోషిని పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని, ఉద్దేశించి వారు మాట్లాడుతూ,విద్యార్థిని, విద్యార్థులకు, విద్యతోపాటు, మన సంస్కృతి సాంప్రదాయాలను, పండుగలను, వాటి ప్రాధాన్యతను, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ, పాఠశాల పరిసరాల్లో,పండగ వాతావరణం తీసుకువచ్చి, పిల్లలకు తెలియజేస్తున్న పాఠశాల యాజమాన్యన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో, విద్యార్థిని, విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# డీఎస్సీ ఫలితాలో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన ఎగ్లాస్ పూర్ వాసి

**తెలంగాణవీణ/మంథని,అక్టోబర్1:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో టీచర్ ఉద్యోగానికి పెద్దపల్లి జిల్లా ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో జిల్లా మొదటి ర్యాంకును మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన శీలం లింగారెడ్డి,అశ్వతమ్మ దంపతుల కుమారుడు శీలం దేవేందర్ రెడ్డి సాధించాడు. అతడు 2006 సంవత్సరంలో బీఈడీ పూర్తి చేసి, ప్రస్తుతం హైదరాబాదులోని కాంపిటేటివ్ పరీక్షల ఫ్యాకల్టీగా జీవనోపాధి పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో జిల్లాలోని, జనరల్ విభాగంలో ఒకే పోస్టుకు 5వేల మంది పరీక్షకు హాజరు కాగా, దేవేందర్ రెడ్డి,టీచర్ ఉద్యోగానికి అర్హత సాధించడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు,అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



## స్వచ్ఛత అవగాహన ర్యాలీ: జిల్లా కలెక్టర్...



**తెలంగాణవీణ/చెల్పూర్:** స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఘనపురం మండలం చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నుండి జడ్.పి.హెచ్. ఎస్ పాఠశాల వరకు స్వచ్ఛతపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**తెలంగాణవీణ/మంథని,అక్టోబర్1:** మంథని మున్సిపాలిటీ, పరిధి అయిదవ వార్డులోని, కూచిరాజ్ పల్లి లో నల్ల దేవమ్మ అనారోగ్య కారణ రీత్యా, మంగళవారం రోజు ఉదయం మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకి మనోధైర్యం చెప్పి అండగా నేనుంటాననిధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన జూలపల్లి కాంగ్రెస్ నాయకులు..!



**తెలంగాణవీణ/కమాన్‌పూర్, అక్టోబర్ 01:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మంగళవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి శ్రీధర్ బాబుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో జూలపల్లి మాజీ సర్పంచ్ బొల్లపెల్లి శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆడెపు రమేష్, సీనియర్ నాయకులు బొల్లపెల్లి లక్ష్మయ్య గౌడ్ లతో పాటు ఉన్నారు.

## జిల్లాలో మొదలైన పండుగ వాతావరణం సందడి రద్దీగా మారిన మార్కెట్....



**తెలంగాణవీణ/కరీంనగర్ టౌన్, అక్టోబర్ 01:** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. మార్కెట్లలో సందడి వాతావరణం నెలకొంది, దుకాణదారులు పండుగాల సందర్భంగా ప్రజలను ఆకర్షించడానికి కొత్త కొత్త వెరైటీలను మార్కెట్లోకి తీసుకొని వస్తున్నారు, రేపటి నుంచి చిన్న బతుకమ్మ వేడుకలు మొదలుకానున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్ వద్ద సందడి వాతావరణం నెలకొంది. బంతిపూలు, చేమంతి, గునుగు పూలను అమ్మేందుకు కొనుగోలుదారులు సిద్ధమయ్యారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయిన గురుకుల విద్యార్థి...

**తెలంగాణవీణ/జమ్మికుంట, అక్టోబర్ 1:** జమ్మికుంటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న గోపీచంద్ మూడు నుండి ఐదవ తారీఖు వరకు మహబూబ్నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి హాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ సిహెచ్ లచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గోపీచంద్ ను పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ లచ్చయ్య ఎస్.వి.పి రామ్ సింగ్ పి.డి జగదీష్ పి.ఈ.టి సుమన్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.




# తెలంగాణ ఆడ బిడ్డలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు: మంత్రి పొన్నం ప్రభాకర్



**తెలంగాణవీణ/హైదరాబాద్:** తెలంగాణ ఆడ బిడ్డలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. రేపటి నుండి 9 రోజుల పాటు జరుపుకునే పూల పండగ, బతుకునిచ్చే బతుకమ్మ పండగను ఆడబిడ్డలు పూలను పూజిస్తూ , ప్రకృతిని ఆరాధిస్తూ అత్యంత వైభవంగా జరుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. అలిగిన బతుకమ్మ ఒక్క రోజు మినహా మిగతా ఎనిమిది రోజులు వైవిధ్యమైన నైవేద్యాలు అమ్మవారికి సమర్పిస్తారు. తీరొక్క పూలను అందంగా బతుకమ్మలను అమర్చుకుంటారు. తెలంగాణ పల్లె పల్లె లో ఆట పాటలతో సంస్కృతీ సంప్రదాయాల తో బతుకమ్మ పండగ జరుపుకోవాలని కోరారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా పాలన లో మహిళలకు ఆర్టీసి లో ఉచిత ప్రయాణం,500 కి గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ తో పాటు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం లక్ష్యంగా పనిచేస్తూ, మహిళా కేంద్రంగా కుటుంబ డిజిటల్ కార్డులు ఇవ్వనుందనీ దేశంలో ఎక్కడ లేని విధంగా మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ పండుగను అత్యంత సంతోషాలతో జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

---

# ముస్లిం మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**- అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూములను గుర్తించి వాటి పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కృషి చేస్తుంది - హైదరాబాద్‌లో ఇస్లామిక్ సెంటర్ తో పాటు, జిల్లాల నుంచి వచ్చే ముస్లిం విద్యార్థులకు హాస్టల్ నిర్మిస్తాం - విదేశీ విద్య కోసం ఓవర్సీస్ స్కాలర్షిప్ అందిస్తున్నాం షాదీ ముబారక్ చెక్కులు పెండింగ్‌లో లేకుండా చూస్తున్నాం - మైనారిటీ గురుకులాల్లో ముస్లిం విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ముస్లిం పెద్దలు, నాయకులు చొరవ తీసుకోవాలి - ఇమామ్, మౌజన్‌ల జీతాలను సకాలంలో అందిస్తున్నాం - కరీంనగర్ జిల్లాలో ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**





**తెలంగాణవీణ/హైదరాబాద్, అక్టోబర్ 01:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముస్లిం మైనారిటీల సర్వతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హైదరాబాద్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, మైనారిటీ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో.. కరీంనగర్ ముస్లిం జేఏసీ నేతలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో నెలకొన్న పెండింగ్ లో ఉన్న మైనారిటీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. చింతకుంట లో నిర్మిస్తున్న మైనారిటీ కమ్యూనిటీ హాల్ పూర్తిస్థాయి నిర్మాణానికి చొరవ తీసుకోవాలని, మైనారిటీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని, అంజుమనే తరఖి ఉర్దూ, అంజుమనే ఇస్లామియా కాంప్లెక్స్, మదీనా కాంప్లెక్స్, అబ్దుల్ వహాబ్ ట్రస్ట్ బిల్డింగ్ లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, కరీంనగర్ జిల్లాలో అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూములను, ఈద్గా, ఖబ్రస్థాన్ భూములను గుర్తించి, రెవెన్యూ, వక్ఫ్ బోర్డు అధికారుల సమిష్టిగా వాటిని ప్రభుత్వపరంగా పరిరక్షించే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ముస్లిం జేఏసీ నేతలు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, జేఏసీ నేతల విజ్ఞప్తి మేరకు సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఉన్నత అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి వీటన్నింటినీ పరితగతిన పరిష్కారం చేయాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ హైదరాబాద్ లో ఇస్లామిక్ సెంటర్ కు భూమికే టైంపులు జరగగా అందులో ఎలాంటి నిర్మాణాలు జరగకుండా ఉన్నచో నిర్మాణాలు పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని వివిధ జిల్లాల నుంచి రాజధాని నగరానికి వచ్చి పోటీ పరీక్షల కోసం సన్నద్ధమయ్యే ముస్లిం విద్యార్థులకు వెసులుబాటు కల్పించే విధంగా ప్రత్యేక ఆడ, మగ హాస్టలను వేరువేరుగా ఆధునిక వసతులతో ఏర్పాటు చేస్తామని చెప్పారు. విదేశీ విద్య కోసం మైనారిటీ ఓవర్సీస్ స్కాలర్షిప్ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు చెప్పారు. షాదీ ముబారక్ చెక్కులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు నిరంతర ప్రక్రియగా అందజేస్తున్నామని తెలిపారు. మైనారిటీ గురుకులాల్లో ముస్లిం విద్యార్థుల సంఖ్య తగ్గిపోకుండా మైనారిటీ గురుకులాల్లో ముస్లిం విద్యార్థులను చేర్పించే విధంగా ముస్లిం మత పెద్దలు నాయకులు సమిష్టిగా కలిసి మైనార్టీ గురుకులాలను బలోపేతం చేసే విధంగా చొరవ తీసుకోవాలని మంత్రి కోరారు. ఉన్నత స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను కార్పొరేట్ స్థాయిలో ముస్లిం విద్యార్థులకు అందిస్తున్నామని ఎందుకోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించినట్లు చెప్పారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మైనారిటీ గురుకులాలు తెలంగాణలో ఉన్నాయని 84% ఎస్ఎస్సి లో ఉత్తీర్ణత శాతం రావడం సంతోషకరమని 20 మంది విద్యార్థులు మైనారిటీ గురుకులాలకు సంబంధించి నీటిలో ఉత్తీర్ణత సాధించడం గమనార్హం అన్నారు. ఉర్దూ మీడియంలో ఎస్సీ ఎస్టీ పోస్టులను డిరిసర్వ్ చేసేందుకు విద్యాశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మస్జిదులలో పనిచేస్తున్న ఇమామ్, మౌజన్లకు సకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్లో లేకుండా జీతాలను ఎప్పటికప్పుడు అందజేస్తున్నట్లు ఇది కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ మొన్న నిర్వహించిన డీఎస్సీ లో ఉర్దూ మీడియం పోస్టులు చాలా తక్కువగా భర్తీ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని ఉర్దూ మీడియం స్కూల్ లను బలోపేతం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఉర్దూ మీడియం పోస్టులను వచ్చే డీఎస్సీలోనైనా ఎక్కువ శాతం భర్తీ చేసే విధంగా ప్రణాళిక రూపుదిద్దాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఉర్దూ మీడియం పోస్టులు తక్కువగా భర్తీ చేయడంతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని, తద్వారా ఉర్దూ మీడియం స్కూల్ లపై భరోసా లేకుండా పోయే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిపై తాను ముఖ్యమంత్రితో మాట్లాడతారని చెప్పారు. సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ,వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్ల,మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ , ఒబేతుల్ల కొత్వాల్ , ఉర్దూ అకాడమి అధ్యక్షులు ఖుశ్రు పాషా , మైనారిటీ తౌఫిక్ ఇక్బాల్,వక్ఫ్ బోర్డు సీఈవో అసధుల్ల,మైనారిటీ కమిషనర్ యస్విన్ భాష,మైనారిటీ కార్పోరేషన్ ఎండీ క్రాంతి వెస్లీ , సిద్దిపేట , కరీంనగర్ జిల్లా మైనారిటీ అధికారులు , సిద్దిపేట , కరీంనగర్ జిల్లాల మైనారిటీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

---

## మాజీ మంత్రి కేటీఆర్‌కు నిరసన సెగ

**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్ 01:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మంగళవారం రోజున నిరసన సెగ తగిలింది. ముషీరాబాద్ వద్ద ఆయనను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నాయి. గోబ్యాక్ కేటీఆర్ అంటూ నినాదాలు చేశాయి. మూసీ నది పరివాహక ప్రాంత నివాసితులకు భరోసా కల్పించేందుకు ఆయన వెళ్తుండగా ముషీరాబాద్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. మూసీ నది రివర్ బెడ్ పరిధిలో ఉన్న నివాసాల కూల్చివేతలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. ఖాళీ చేసిన ఇళ్లను అధికారులు కూల్చి వేస్తున్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతాల్లో భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. కూల్చివేత లను పరిశీలించేందుకు, బాధితులకు భరోసా కల్పించేందుకు బీఆర్ఎస్ నేతలతో కలిసి కేటీఆర్ చాదర్ ఘాట్‌కు బయల్దేరారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు ముషీరాబాద్ వద్ద కేటీఆర్ కాన్వాయ్ ను అడ్డుకు న్నాయి. కొందరు కేటీఆర్ ప్రయాణిస్తున్న వాహనంపైకి కూడా ఎక్కారు. మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కు బాధ్యత వహిస్తూ కేటీఆర్ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపు చేశారు..



## బతుకమ్మ, గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్

**తెలంగాణవీణ/గోదావరిఖని:** స్థానిక 8వకాలనీ శ్రీవాణి – పాఠశాలలో ఈ రోజి అవగా 1/10/24 తేదిన బతుకమ్మ మరియు (గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రెషన్స్ నిర్వహించడం జరిగింది. గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా చిన్నారులు వాళ్ళ అమ్మమ్మ నానమ్మ తాతయ్యలతో కలిసి రాంప్ వాక్, ఆటపాటలలో పాల్గని అందరిని అలరించడం జరిగింది. అందరికి బహుమతులు. ఇవ్వడం జరిగింది. దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే పెద్దవారికి చిన్నారులకు మధ్య ప్రేమానురాగాలు, అప్యాయతలు, అనుబందాలు పెంపొందటానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడుతాయి.దసరా పండుగను పురస్కరించుకోని అమ్మవారి తొమ్మిది అవతారాలు వెసుకోని చిన్నారులు చేసిన నృత్యప్రదర్శన అందరిని అలరించింది. చిన్నారులందరు బతుకమ్మలను పెట్టి కోలాటులు వేసి వారి యొక్క ఆటపాటలతో అందరిని ఆనందింపచేసారు. కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్ సార్, మరియు ప్రిన్సిపాల్ మేడమ్ మనస ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు పోషకులు చిన్నారులందరు పాల్గోని విజయవంతం. చేసారు.



# వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు: రాచకొండ సీపీ సుధీర్ బాబు

**- నెల రోజుల్లో 283 మంది పోకిరీలను పట్టుకున్న షీటీమ్స్**




**తెలంగాణవీణ/మల్కాజిగిరి:** బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలనువెంబడించే,వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ , వారిని,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారన్నారు.షీ టీమ్స్ రాచకొండ పరిధి ఏరియాలల్లో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, గణేష్ మండపాల వద్ద, గణేష్ నిమజ్జనం చెరువుల వద్ద, రోడ్డు మీద వెళ్ళుతున్న మహిళలను, ఆడపిల్లలను వేదిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న 268 మంది పోకిరీలను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి, వారికి ఎల్‌బి నగర్ ఉమెన్ సేఫ్టీ వింగ్ కార్యాలయంలో కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల 1వ తేది నుండి 30 వరకు 343 పిర్యాదులు అందినాయన్నారు. వాటిలో ఫోన్ల ద్వారా వేదించినవి -69, సోషల్ మీడియా యాప్ ద్వారా వేదించినవి- 91, నేరుగా వేదించినవి -183 కేసులనీ వాటిలో క్రిమినల్ కేసులు-11 , పెట్టి కేసులు- 107, 174 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం



జరిగిందని విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషా విశ్వనాథ్ తెలిపారు. **మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్టు :** ఒక మహిళా రాత్రి సమయంలో రాచకొండ షీ టీమ్స్ నెంబర్ 8712662111 కి వాట్సఫ్ ద్వారా పిర్యాదు చేసిందనీ పిర్యాదులో తాను బయట రోడ్డు మీద ఇంటికి దగ్గరలో ఫోన్ మాట్లాడుతుండగా ఒక గుర్తు తెలియని వ్యక్తి మాస్కు,హెల్మెట్ పెట్టుకొని బైక్ పై వచ్చి తనను అసభ్యకరంగా తాకి వెళ్ళి పోయినాడనీ దానికి సంబందించిన సీసీ కెమెరా ఫూటేజ్ ను జతపరిచింది. షీ టీమ్స్, ఐటీ సెల్ తో పాటు లోకల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ టీం ను కలిపి 10 ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా అతడిని పట్టుకోవాలి ఆదేశించారు . నెబర్ కనుకొని , పార్షల్ నెంబర్ ఆదారంగా 300 పైగా బైకులను పరిశీలించి, నిందితుణ్ణి గుర్తించారు దీంతో నిందితుణ్ణి అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ , మహిళలు, బాలికలు, మీ సమస్యను నిశ్చయంగా షీటీమ్స్ దృష్టికి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల జోలికి ఏవరైన వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహిళల పై జరిగే దారుణాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. వాటస్ ద్వారా వచ్చిన పిర్యాదులను సీరియస్ గా తీసుకొని 10 ప్రత్యేక బృందాలు నిర్విరామంగా పని చేసి నిందితుని పట్టుకున్న వారిని అభినందించారు. **ప్రేమ-పెళ్లి పేరుతో మైనర్ బాలికను మోసం చేసిన వ్యక్తి అరెస్టు:** వనస్థలిపురంలో ఉంటున్న మైనర్ బాలికను గత రెండు సంవత్సరాల నుండి నిందితుడు ప్రేమ పేరుతో నమ్మించి ఆమెకు దగ్గరై, రహస్యంగా తాళి కట్టి, అద్దెకు ఇల్లు తీసుకుని కొన్ని రోజులు కాపురం చేసినాడు. అట్టి సమయంలో ఆ బాలిక గర్భవతి అని తెలియగానే ఆమెను వదిలేసి వెళ్లిపోయినడు. అట్టి మైనర్ బాలిక అతని ఇంటికి వెళ్ళి ప్రశ్నించగా, అతను మరియు అతని తల్లి ఇద్దరూ కలిసి ఒక నెలలో అతనికి మొదటి భార్య నుండి విడాకులు వస్తాయని, ఆ తర్వాత పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెకు గర్భస్రావం చేయించారు. నెల రోజులు గడిచినా కూడా నిందితుడు తప్పించుకొని తిరుగుతు సదరు మైనర్ బాలిక తో ఉండడం ఇష్టం లేదని చెప్పినాడు. మైనర్ బాలిక షీ టీమ్ వనస్థలిపురం వారిని సంప్రదించగా, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు తో పాటు పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. **టెలిగ్రామ్ ద్వారా వివాహితను వేదిస్తున్న వ్యక్తి అరెస్టు:** ఆదిభట్ల పరిధిలో నివాసం ఉండే వివాహితకు నిందితుడు నకిలీ ఐడితో ఇన్‌స్టాగ్రామ్ క్రియేట్ చేసి ఆమె భర్తకు బంధువులకు ఆమె గురించి అసభ్యకరంగా మెసేజులు, పంపిస్తూ వేధిచడం ప్రారంబించాడు. దీంతో సదరు మహిళా ఇబ్రహీంపట్నం షీ టీమ్ వారిని సంప్రదించగా ఆదిభట్ల పిఎస్ లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. **అవగాహన కార్యక్రమాలు :** గత నెల తేదీ 1 నుండి 30 వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 98 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 21840 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాలు మరియు జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించారు. మెట్రో-రైల్ డెకాయ్ఆపరేషన్స్ - రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్సు నిర్వహించి, మహిళా కంపార్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (07) మందిపురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అదికారుల ద్వారా జరిమాన వేదించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్ ని, రాచకొండ వాట్సఫ్ నెంబర్ 8712662111 ద్వారా లేదా, ప్రాంత షీ టీమ్ అధికారుల నంబర్లు భునగరి ఏరియా 8712662598, చౌటుప్పల్ - 8712662599 , ఇబ్రహింపట్నం -8712662600, కుషాయిగూడ 8712662601, ఎల్బీనగర్ -8712662602, మల్కాజిగిరి -8712662603, వనస్థలిపురం -8712662604 నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## నాగారం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్‌గా ఏ.నాగమణి



**తెలంగాణవీణ/కీసర :** నాగారం మున్సిపల్ ఇంచార్జీ కమిషనర్ గా దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఏ. నాగమణి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తోన్న కమిషనర్ రాజేంద్రకుమార్ పదవీ విరమణ చేయడంతో ఇంచార్జీ కమిషనర్ గా నాగమణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కె.చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శన రఘు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లిటిల్ పెరెల్స్ హైస్కూల్లో దసరా సంబరాలు



**తెలంగాణవీణ/మల్కాజిగిరి:** దసరా సందర్భంగా మంగళవారం వినాయక నగర్ డివిజన్ కాకతీయ నగర్ లిటిల్ పెరెల్స్ హై స్కూల్ నర్సరీ చిన్నారు లు దసరా ఉత్సవాలు నిర్వహించారు. బతుకమ్మతో చిన్నారులు పాటలు పాడారు బతుకమ్మ పాటల పాడుతూ బతుకమ్మ ఆడారు. పాఠశాల చిన్నారులు హై స్కూల్ ప్రిన్సిపాల్,గౌసుద్దీన్ఉపాధ్యాయులుమెర్సి టీచర్స్ పాల్గొన్నారు.

## శానిటేషన్ విభాగానికి ట్రై సైకిల్ పంపిణీ: కార్పొరేటర్ సునీత రాము యాదవ్



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** మల్కాజిగిరి జిహెచ్ఎంసి కార్డులను, శానిటేషన్ విభాగానికి ట్రై సైకిల్, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రాము యాదవ్ పంపిణీ చేశారు. జిహెచ్ఎంసి సూపర్వైజర్ నాగరాజు ,గౌతమ్ నగర్ డివిజన్ ఎస్ఎఫ్ఎ,బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ పాల్గొన్నారు.

## గాంధీ పార్క్‌లో మరమ్మత్తు పనులు పరిశీలన..

**- మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్**

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** జి.హెచ్.ఎం.సి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి గాంధీ పార్క్ లో దాదాపు 1.20 లక్షలతో మహాత్మా గాంధీ విగ్రహానికి చెప్పట్టిన మరమ్మత్తులను మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ పనులు పరిశీలించారు. అనంతరం పలు అమ్మవారి మండపాలా వద్ద రోడ్ల మరమ్మత్తులు, శానిటైజషన్ ఏర్పాట్లను పరిశీలించారు . శివపురి లోని తన కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారులతో పనుల అభివృధి పైన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రావణ్ పనులు త్వరిత గతిన పూర్తి చెయ్యాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి. ఈ మహేష్, ఏ. ఈ నవీన్, రమేష్, ఎస్. ఎఫ్. ఏ గిరి, రవి, నందు, విక్రమ్,సునీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిలుకానగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు






**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగను కేసీఆర్ గారు రాష్ట్ర పండుగగా చేయడం మరి తెలంగాణ ప్రజలు బతుకమ్మ పండుగను ఎంతో ఉత్సాహాలతో చేసుకుంటున్నారని తెలిపారు ఈ ప్రభుత్వం కూడా బతుకమ్మకు పండుగకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కొనియాడారు కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి టిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు షైనజ్, అనసూయ, సత్యవతి ,ఉమా, శారద మొదలగువారు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట పాతగుండ్లపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** పాతగుండ్లపల్లి లో ఘనంగా బతుకమ్మ సంబరాల... ఆడపడుచులు అందరూ కలిసి గుణపుపువ్వు, తంగెడుపువ్వు,ముత్యాల పువ్వు లతో బతుకమ్మను అందంగా పేర్చి ప్రత్యేక పూజలు హారతి ఇచ్చి కాలనీ చౌరస్తాలో బతుకమ్మను పెట్టి ఆడపడుచులు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ దాండియా ఆడుతున్న సంబరాలు జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో లావణ్య,దేవి,శ్రీ సంధ్య, మంజుల, మాధవి, శిరీష,చంద్రలేఖ,భాగ్య,మౌనిక, స్వప్న,స్వాతి,సునిత కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం..



**తెలంగాణ వీణ/తార్నాక:** తార్నాకలోని మర్రి చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్ లో మంగళవారం హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నగరంలోని పలు సీనియర్ సిటిజన్స్ అసోసి యేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా




తెలంగాణ స్త్రీ సేవా సంస్థ అధ్యక్షురాలు గురజాడ శోభ పెరిని దేవి, ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎస్ శ్రీధర్, వాయిస్ ఆఫ్ సీనియర్ సిటిజన్ చీఫ్ ఎడిటర్ భూమారెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫ్ రైల్వేస్ జాతీయ అధ్యక్షుడు రాఘవరావు, హెల్ప్ ఏజ్ ఇండియా స్టేట్ హెడ్ రాజా మొహమ్మద్‌లు హాజరై మాట్లాడారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలలో సీనియర్ సిటిజన్స్ కోసం ట్రిబ్యునల్‌ని ఏర్పాటు చేసింది అన్నారు. వాటి వల్ల వయోవృద్ధులకు కలిగే ప్రయోజనాలను ప్రాంతాల వారీగా అసోసియేషన్ సమావేశాల్లో వివరిం చాలన్నారు. నగరంలో 60 వేల మంది వయో వృద్ధులు ఉన్నట్లు తెలిపారు. వారి సంక్షేమం కోసం హెల్ప్ ఏజ్ ఇండియా చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం అత్యధిక వయసు ఉన్న వయో వృద్దులను ఘనంగా సన్మానించారు.



## హెూలీ ఫెయిత్ గ్రూపు ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు...



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్టలోని హెూలీ ఫెయిత్ గ్రూపు ఆఫ్ స్కూల్స్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు.. టీచర్స్,విద్యార్థులు కలిసి పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో సునీత. సౌమ్య. రాణి. గోదాదేవి. మౌనిక. పారిజాత. స్రవంతి. సుజాత. సంధ్య.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.





యాదగిరిగుట్టలో కొండ పైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కళ్యాణ మహెూత్సవం వైభవంగా జరిగింది భక్తులంతా కన్నుల పండుగగా తిలకించినారు.

– తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట

## ఘనంగా కొంపల్లి విజయ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ వీణ/నాచారం:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు,వలిగొండ మండలం ఫోటో, విడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు కొంపల్లి విజయ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం హైదరాబాద్ మన్సూరాబాద్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు సీనియర్ మీడియా ప్రతినిధులు,సహెూదరులు విజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించి.. కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త విద్యాసాగర్, ప్రొఫెసర్ డా:జూలు నాగేశ్వర్,సీనియర్ లెక్చరర్ కొంపల్లి మల్లేష్ గౌడ్, సీనియర్ మీడియా ప్రతినిధులు బత్తిని శెట్టయ్య గౌడ్, పోలు విక్రమ్ గౌడ్, ప్రవీణ్ కుమార్,కొంపల్లి కాటం గౌడ్, పాలెర్ల చంద్ర శేఖర్, బందు మిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**● నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి, లతో కలసి సంబంధిత అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించిన మంత్రి ● రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖా మంత్రి కొండ సురేఖ**




**తెలంగాణ వీణ/వరంగల్, అక్టోబర్ 1 :** బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతం లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భం గా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథి గా హాజరై, నగర మేయర్ గుండు సుధారాణి నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ జిల్లా కలెక్టర్ డా సత్య శారద బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ..తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తగినంత లైటింగ్ పారిశుద్ధ్యం మంచినీటి సౌకర్యం , సీటింగ్ ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్ , వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్సు , అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు.ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాల తో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని లైటింగ్ డస్టింగ్ బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డేక్క తొలగింపు గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు ఏర్పాట్లు చేయడం తో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీ డబ్ల్యూ ఎం సి ముందుకు వెళుతునన్నదని, మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తి గా మిగిలియున్న పనులు ఉంటే కమీషనర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటారని బల్దియా తరపున అదనపు ఏర్పాట్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. సద్దుల బతుకమ్మ దసరా నిర్వహించుకొనుటకు శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ.. వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్, గుండు పూర్ణచందర్, మధుసూదన్ రాం మూర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బఫర్ జోన్‌లు, ఫుల్ ట్యాంక్ లెవల్‌ల కబ్జాలను కాపాడుకునేందుకే బీఆర్ఎస్, బడాబాబుల కుట్రలు

**● ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి..**

**తెలంగాణ వీణ/హైదరాబాద్, అక్టోబర్ 01:** ప్రపంచస్థాయిలో అభివృద్ధి చెందుతున్ననగరం మన హైదరాబాద్. ఈ మహానగరాన్ని గతంలో సమైఖ్య పాలకులు, తెలంగాణ రాష్ట్రం ఎర్పడ్డకా బి.అర్.యస్ పాలనలో ఆ పార్టీ నాయకులు, వారి మద్దతు దారుల ఆక్రమణలకు అంతే లేకుండ పోయిందని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు.అది చెరువులు, కుంటలు, వాగులు, వంకలు అక్రమంగా బఫర్ జోన్ లు, ఫుల్ ట్యాంక్ లెవల్ లు ఆక్రమించి బడాబాబులు కట్టుకున్న ఫామ్ హౌజ్ లు, గెస్ట్ హౌస్ లు, పెద్ద పెద్ద మాల్స్, రాజభవనాలను మించిన బిల్డింగ్ లు బీఆ ర్.ఎస్ నేతలు, వారి అనుచరులు కబ్జ పెట్టడం వల్ల చిన్న వర్షానికే మునుగు నగరంలో డ్రైనేజీలు పొంగుతున్నయి. కాలనీలు మునుగుతున్నాయని ఛైర్మన్ రాఘవ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గం అన్ని కోణాల్లో ఆలోచించి భవిష్యత్ తరాల కోసం మంచి నగరాన్ని అందించేందుకు హైదరాబాద్‌లో ప్రభుత్వస్థలాలు, చెరువుల పరిరక్షణ, విపత్తుల నిర్వహణ కోసం ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందని పెర్కొన్నారు.ఒకప్పుడు నగరానికి లేక్ సిటీగా పేరుండేదని గొలుసుకట్టు చెరువులు సాగు, తాగు నీరందించేవి. ఆ చెరువులను పునరుద్దరించడం, వరద నీరు ఆయా చెరువుల్లోకి ఎక్కడికక్కడ చేరేలా చూడటం ప్రభుత్వవ బాధ్యతగా బావిస్తోందన్నిరు.అందుకోసం వరదనీటి కాల్వలు. నాలాలు ఆక్రమణలు లేకుండా నీరుసాఫీగా సాగేలా ప్రభుత్వం హైడ్రా ద్వారా చర్యలు చేపడుతున్నది. రెవెన్యూ, ఇరిగేషన్, నేషనల్ రిమోటింగ్ సెన్సింగ్, స్టేట్ రిమోట్ సెన్సింగ్ విభాగాలతో అధ్యయనం చేయించి చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల నిర్ధారించి చట్టబద్దంగా నోటీసులు అందజేసిన తర్వతనే కూల్చివేతలకు పాల్పడుతన్నది తప్పా పేద, మధ్యతరగతి ప్రజలకు నష్టం చేకూర్చే ఏ చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడదన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎవరైన తెలవకుండా కోని కట్టుకున్న వారికి డబుల్ బెడ్ రూం . ఇందిరమ్మ పథకం కింద పునరావాసం కల్పించడం జరుగుతుందని ఛైర్మన్ రాఘవరెడ్డి వివరించారు. ఎట్లాగైనా బడాబాబులు వీటిని ఈ తమ అక్రమ ఆస్తులు గా మార్చుకున్న వాటిని కాపాడుకునేందుకు కుట్రలకు తెరలేపారని రాఘవరెడ్డి మండిపడ్డారు.బి.ఆర్.ఎస్ నేతలు రాజకీయం కోసం కొంత మంది పేద, మధ్య తరగతి ప్రజలను రెచ్చగొట్టి భయాందోళనలు లేపీ ప్రభుత్వం పై రచ్చ చేయిస్తున్నారని విమర్శంచారు. కొంత మంది పేద, మధ్య తరగతి ప్రజల్లో ఉన్న అనుమానాలను తొలగించేందుకు ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పని చేస్తోందని , పేద, మధ్య తరగతి నగర ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు.



# ఖురాన్‌ను చదవడంతో పాటు హక్కును నెరవేర్చాలి




### మౌలానా ఖారి అబ్దుల్ రహమాన్ పిలుపు

**తెలంగాణ వీణ/కరీంనగర్ టౌన్, అక్టోబర్ 01:** ఇస్లాం ధర్మం యొక్క పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ ను ప్రతిరోజు చదవడంతోపాటు, కనీసం సంవత్సరానికి రెండు సార్లు పూర్తిస్థాయిలో చదివి ఖురాన్ హక్కును నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుజరాత్ రాష్ట్ర జామియా ఇస్లామీయ తాలీముద్దీన్ డాబెల్ మదర్సా సుప్రసిద్ధ ఖురాన్ చదివే ఇస్లామీయ పండితుడు మౌలానా ఖారి అబ్దుల్ రహమాన్ ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని కాశ్మీర్ గడ్డ షాలిమార్ ఫంక్షన్ హాల్ లో జమియతుల్ ఖుర్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖిరాతే ఖురాన్ ప్రదర్శన కార్యక్రమం విజయవంతమైంది. ఈ ప్రదర్శనను చూడడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుంచి ఇస్లామీయ ధార్మిక పండితులు ముస్లింలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నిత్య జీవితంలో ఖురాన్ చదవడం ఎంత ప్రాముఖ్యమో, ఏమేరకు సమాజాన్ని ఖురాన్ ప్రభావితం చేసింది, ఇస్లాం ఏ విధమైనటువంటి నడవడికను ఖురాన్ ద్వారా సమాజానికి నేర్పింది, సమాజాన్ని పట్టిపీడిస్తున్న సామాజిక రుగ్మతలను ఖురాన్ ఏ విధంగా రూపుమాపింది, ఖురాన్ చదవడం ప్రతి ఒక్క ముస్లిం ఆవశ్యకతపై, ఖురాన్ ను ఎన్ని విధాల చదవచ్చు ఖురాన్ దైవవాని రూపంలో భూమిపై అవతరించిన తీరు, మహమ్మద్ ప్రవక్త నుంచి ఖురాన్ ను ఎంతమంది ప్రవక్త అనుచరులైన సహాబాలు చదివారు అనే అంశాలపై కూలంకషంగా వివరించారు. గుజరాత్ నుండి వచ్చిన ఖారీ అబూ బకర్, ఖారీ అబ్దుల్ రహీం, ఖారీ సయీద్ మహమ్మద్ లు ఖురాన్ ను వివిధ రకాలుగా చదివి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులందరినీ ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. జమియతుల్ ఖుర్ర తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల అధ్యక్షుడు ఖారి అబ్దుల్ బారి, ఉపాధ్యక్షుడు ఖారీ అష్రఫ్ అలీ, ఖారీ సలీముద్దీన్, కరీంనగర్ కు చెందిన మౌలానా ఖాజా కలీముద్దీన్ అసాధి, ప్రముఖ కాంట్రాక్టర్ మహమ్మద్ కమాలుద్దీన్, హాఫిజ్ అబ్దుల్ రజాఖ్, హాఫీజ్ వసీముద్దీన్, హాఫిజ్ రిజ్వాన్, హాఫిజ్ అహ్మద్ హిప్జి, హాఫిజ్ ఫరీదుద్దీన్, ఖారీ సాజిద్, లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ డాక్టర్ ముస్తాక్ అలీ, (54)వ డివిజన్ కార్పొరేటర్ ఆతిన, మహమ్మద్ రఫీలు పాల్గొన్నారు.

## అరోరా డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ వీణ/హనుమకొండ,అక్టోబర్ 01:**
హనుమకొండలోని అరోరా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో బతుకమ్మ పాటలతో వారు చేసిన నృత్యాలు చూపులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రఘోత్తం రెడ్డి,డైరెక్టర్ ప్రణవ్ రెడ్డి,ప్రిన్సిపాల్ ఎన్ రజిని, అధ్యాపకులు అశోక్, సతీష్, కవిత, సంతోష్ రమేష్, సుమలత, జమాల్,మహేష్, నవీన్ రాజ్, ప్రవీణ్ ,సత్య ప్రకాష్,శ్రీనివాస్,రత్నాకర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



# సొంతగడ్డపై చరిత్ర సృష్టించిన భారత్



సుదీర్ఘ ఫార్మాట్ కళ తప్పింది? ఐదు రోజుల మ్యాచ్‌లో మజా ఏం ఉంటుంది? అనుకున్న అభిమానులకు అసలైన మజా టెస్టుల్లోనే ఉందని భారత జట్టు మరోసారి నిరూపించింది. ఇంగ్లండ్ బజ్‌బాల్‌ను తల దన్నేలా.. టీ20లను తలపించేలా చెలరేగిన టీమిం డియా కాన్పూర్ టెస్టు లో చిరస్మరణీయ విజయంతో అభిమానులను మురిపించింది. వరుణుడు అడ్డుప డినా.. రెండు రోజులు బంతి పడకున్నాసంచలన ఆట తో బంగ్లాదేశ్‌కు ముచ్చెమటలు పట్టించింది. సొంత గడ్డపై ఆధిపత్యాన్ని చెలాయిస్తూ రికార్డు స్థాయిలో 18వ సిరీస్ అందుకుంది. స్వదేశంలో తిరుగులేని రికార్డు ఉన్న టీమిండియా మళ్లీ పంజా విసిరిసింది. రెండో టెస్టులో ఓపెనర్ యశస్వీ జైస్వాల్(72, 51) సుడిగాలి ఇన్నింగ్స్‌కు.. స్పిన్ ద్వయం అశ్విన్(3/50), జడేజా(3/34) మ్యాజిక్ తోడవ్వగా టీమిండియా స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించి సిరీస్ పట్టేసింది. రోహిత్ శర్మ బృందం కాన్పూర్‌లో అసాధ్యాన్ని సాధ్యం చేయడంతో.. స్వదేశంలో వరుసగా 18వ సిరీస్ టీమిండియా ఖాతాలో చేరింది. విశేషం ఏంటంటే.. టెస్టుల్లో మరే జట్టు సొంతగడ్డపై ఇన్ని సిరీస్‌లు గెలవలేదు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ( ఫైనల్ రేసులో ముందున్న భారత జట్టు విధ్వంసక ఆటతో అగ్రస్థానాన్ని కాపాడకుంది. సొంతగడ్డపై రికార్డు సిరీస్‌లను కొల్లగొట్టిన జట్టుగా చరిత్రపుటల్లోకి ఎక్కింది. 2013 నుంచి 2024.. ఈ 11 ఏండ్ల కాలంలో భారత్ స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లలో 18 పర్యాయాలు ప్రత్యర్థులను మట్టికరిపించింది. ఇక వరల్డ్ నంబర్ 1 జట్లలో ఒకటైన ఆస్ట్రేలియా వల్ల కూడా కాని రికార్డు భారత్ సొంతమైంది.కంగారూ టీమ్ 1994 నుంచి 2000 మధ్య వరసుగా 10 టెస్టు సిరీస్‌లు సాధించింది. అదే ఆసీస్ 2004 – 08 మధ్య కూడా పదో సిరీస్ కైవసం చేసుకుంది. ఒకప్పుడు ప్రమాదకర జట్టు అయిన వెస్టిండీస్ 1976–1986 కాలంలో వరుసగా 8 టెస్టు సిరీస్‌లతో రికార్డు సృష్టిం చింది. న్యూజిలాండ్ జట్టు కూడా 2017–20లో సొంతగడ్డపై వరుసగా ఎనిమిది టెస్టు సిరీస్ విజ యాలతో ప్రత్యర్థులకు దడ పుట్టించింది.కాన్పూర్ టెస్టులో పలు రికార్డులు బద్ధలు కొట్టిన భారత జట్టు 180వ విజయం నమోదు చేసింది. చెపాక్ టెస్టులో భారీ విజయంతో దక్షిణాఫ్రికా(179 టెస్టు) రికార్డు సమం చేసింది. ఇప్పుడు కాన్పూర్ విక్టరీతో రోహిత్ సేన 180వ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ జాబి తాలో ఆస్ట్రేలియా 414 విజయాలతో అగ్రస్థా నంలో ఉంది. క్రికెట్‌కు పుట్టినిల్లు అయిన ఇంగ్లండ్(397), వెస్టిండీస్(183)లు రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

# టెస్ట్ సిరీస్ టీమిండియా కైవసం

**- రెండో టెస్టులో టీమిండియా గ్రాండ్ విక్టరీ**



బంగ్లాదేశ్ ను టీం ఇండియా చిత్తు చేసింది. మొదటి టెస్ట్ మ్యాచ్లో విజయం సాధించిన టీమిండియా రెండవ టెస్టులో కూడా గ్రాండ్ విక్టరీ కొట్టింది. దీంతో టెస్ట్ సిరీస్ కైవసం చేసుకుంది టీమిండియా. రెండు టెస్టుల్లో భాగంగా.. ఇండియాకు వచ్చిన బంగ్లాదేశ్ నాగిని డాన్స్ కు బ్రేక్ వేసింది రోహిత్ సేన. రెండవ టెస్టులో ఏడు వికెట్ల తేడాతో టీమిండియా గ్రాండ్ విక్టరీ కొట్టింది. రెండవ ఇన్నింగ్స్ లో 95 పరుగుల లక్ష్యాన్ని అవలీలగా చేదించింది టీమిండియా. ఈ మ్యాచ్ లో 7 వికెట్ల తేడాతో టీమిండియా విజయం సాధించడమే కాకుండా రెండు మ్యాచ్ల సిరీస్ ను క్లీన్ స్వీప్ చేయడం జరిగింది. వర్షం కారణంగా రెండవ టెస్టు లో రెండు రోజులపాటు.. ఆట రద్దయినా కూడా టీమిండియా గెలవడం హిస్టరీ అని చెప్పవచ్చు. ఈ రెండవ ఇన్నింగ్స్ లో 95 పరుగుల లక్ష్యాన్ని కేవలం 17.2 ఓవర్లలోనే చేదించింది టీమిండియా.రెండవ టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ 8 పరుగులు, గిల్ ఆరు పరుగులకు అవుట్ అయ్యారు. కానీ జైస్వాల్ అలాగే విరాట్ కోహ్లీ జట్టును విజయతీరాలకు చేర్చారు. జైస్వాల్ ఈ మ్యాచ్లో 51 పరుగులతో రాణించాడు. అటు విరాట్ కోహ్లీ ఫామ్ లోకి వచ్చి 29 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. ఇక అంతకుముందు బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్ లో 233 పరుగులకే చాప చుట్టేసింది. 74 ఓవర్లు ఆడిన బంగ్లాదేశ్%ా% ఆల్ అవుట్ అయింది.బంగ్లాదేశ్ బ్యాటర్లలో మూమీనుల్ ఒక్కడే 107 పరుగులు చేసి జట్టును ఆదుకున్నాడు రెండవ ఇన్నింగ్స్ లో 146 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది బంగ్లాదేశ్. అప్పుడు సద్మాన్ ఇస్లాం మాత్రమే 50 పరుగులు చేసి రాణించాడు. మిగతా బ్యాటర్లు ఎవరూ కూడా రాణించకపోవడంతో బంగ్లాదేశ్.. 146 పరుగుల వద్ద ఆగిపోయింది. అటు టీమిండియా మొదటి ఇన్నింగ్స్ లో%ా% టి20 మ్యాచ్ లాగా ఆడి%ా% 285 పరుగులు చేసింది. ఆ తర్వాత రెండవ ఇన్నింగ్స్ లో.. 7 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ పై విజయం సాధించింది.

# ఒంటిచేత్తో క్యాచ్ అందుకున్న రోహిత్



బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ లో ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. నాలుగో రోజు ఆట ప్రారంభం కాగానే బంగ్లాదేశ్ వికెట్ ను బౌలర్ సిరాజ్ పడగొట్టడం జరిగింది. అది కూడా.. బంగ్లా టాప్ క్లాస్ బాటర్.. లిటన్ దాస్ ది. లిటన్ దాస్ క్యాచ్ ను రోహిత్ శర్మ అద్భుతంగా పట్టుకున్నారు. ఈ క్యాచ్ చూసిన వారంతా ఒక్కసారిగా షాక్ నకు గురయ్యారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతోంది.బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ 50 ఓవర్ లో ఈ సంఘటన జరిగింది. ఈ 50 ఓవర్%ా% ఇవాళ ఉదయం మహమ్మద్ సిరాజ్ వేయడానికి వచ్చాడు. ఆ సమయంలో లిటన్ దాస్ స్ట్రకింగ్ లో ఉన్నాడు. అయితే సిరాజ్ వేసిన నాలుగో బంతి మిడ్ ఆఫ్ దిశగా ఫోర్ కొట్టాలని లిటిల్ దాస్ ప్రయత్నం చేశాడు. కానీ మీడ్ ఆఫ్ దగ్గరే ఉన్న రోహిత్ శర్మ గాల్లో ఎగిరి మరి ఆ క్యాచ్ పట్టాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతోంది. ఈ తరుణంలోనే రోహిత్ శర్మ చెవి పట్టుకుని రిషబ్ పంత్ రచ్చ చేశారు. అటు టీమిండియా%ా% ప్లేయర్లు కూడా రోహిత్ శర్మను అభినందించారు.

# సచిన్ రికార్డును బద్దలు కొట్టిన కింగ్ కోహ్లీ



కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత బ్యాట్స్‌మెన్లు చెలరేగిపోయారు. 25 ఓవర్లలోనే భారత్ 200 పరుగులు చేసింది. టెస్టు ఇన్నింగ్స్‌లో టీమిండియా అత్యంత వేగంగా 200 పరుగులు చేయడం ఇదే మొదటి సారి. ఈ క్రమంలో.. భారత్ ఆస్ట్రేలియా రికార్డును బద్దలు కొట్టింది. ఇదిలా ఉంటే%ా% వెటరన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో మరో రికార్డు సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధికంగా 27 వేల పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ పేరిట ఉండేది. ఇప్పుడు ఆ రికార్డును కింగ్ కోహ్లీ బద్దలు కొట్టాడు. కోహ్లి 594 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించాడు. సచిన్ టెండూల్కర్ 623 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో కోహ్లీ 35 బంతుల్లో 47 పరుగులు చేశాడు. షకీబ్ అల్ హసన్ బౌలింగ్ లో ఔటయ్యాడు.

# రోహిత్.. ఔటైనా ఫర్వాలేదు అన్నాడు: కేఎల్ రాహుల్



కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో డగౌట్‌లోని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి తమకు స్పష్టమైన సందేశం వచ్చిందని స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ చెప్పాడు. ఔటైనా ఫర్వాలేదు కానీ.. వేగంగా ఆడి ఎక్కువ పరుగులు చేయాలని సూచిం చాడని తెలిపాడు. కెప్టెన్ ఆదేశా లకు తగ్గట్టుగానే ఆడినట్లు రాహుల్ వెల్లడించాడు. తొలి ఇన్నింగ్స్‌లో రాహుల్ హాఫ్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. దాంతో బంగ్లాదేశ్‌పై భారత్ ఆధిపత్యం కొనసాగిం చింది. అయిదో రోజు ప్రారంభానికి ముందు రాహుల్ మాట్లాడాడు. కేఎల్ రాహుల్ మాట్లాడుతూ%ా% 'ముందునుంచి మా లక్ష్యంపై స్పష్టమైన అవగాహన ఉంది. రెండు రోజుల ఆట వర్షం వల్ల రద్దైంది. ఇలాంటి సందర్భంలో మనం ఏం చేయలేం. మన చేతుల్లో లేని వాటి గురించి ఆలోచించకూడదు. మిగిలిన సమయంలో ఏం చేయగలమనే దానిపై మేం దృష్టిపెట్టాం. బంగ్లాదేశ్‌పై విజయం సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగాం. మేం బ్యాటింగ్ చేస్తుండగా.. డగౌట్‌లో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి మాకు స్పష్టమైన సందేశం వచ్చింది. ఔటైనా ఫర్వాలేదు.. వేగంగా ఆడమని సూచించాడు. మేం అలానే చేశాం. ఆ తర్వాత మా బౌలర్లు అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు' అని చెప్పాడు.

# కోచ్ కోరుకున్నది ఆటగాళ్లు సరిగ్గా అమలు

కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్ దూకుడుగా ఆడుతోంది. వర్షం కారణంగా కేవలం నాలుగు సెషన్ల ఆట మాత్రమే సాగినా.. మ్యాచ్‌లో రోహిత్ సేన ఆధిపత్యం కొనసాగిస్తోంది. మొదటి ఇన్నింగ్స్‌లో బంగ్లాను 233 పరుగులకు ఆలౌట్ చేసిన భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో 285/9 స్కోరు వద్ద డిక్లేర్ చేసి 52 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం నాలుగో రోజు ఆట ముగిసేసమయానికి రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లా ఓపెనర్లను పెవిలియన్ చేర్చింది. ప్రస్తుతం బంగ్లా స్కోర్ 26/2గా ఉంది. బంగ్లాను త్వరగా ఆలౌట్ చేసి.. విజయం సాధించాలని టీమిండియా చూస్తోంది. బంగ్లాదేశ్‌పై విజయం సాధించేందుకు భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. దీనివెనక మాస్టర్‌మైండ్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కాగా.. అమలు చేసిన కెప్టెన్ రోహిత్ శర్మ. ఆటను వీలైనంత త్వరగా ముందుకు తీసుకెళ్లాలని, విజయం సాధించేందుకే ప్రయత్ని ంచాలని రోహిత్‌తో గౌతీ చెప్పాడని బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ చెప్పాడు. కోచ్ కోరుకున్న దానిని ఆటగాళ్లు సరిగ్గా అమలు చేశారన్నాడు. బంగ్లా ఆలౌట్ అయ్యాక రోహిత్‌తో గంభీర్ మాట్లాడి గేమ్ ప్లాన్ చెప్పాడని మోర్కెల్ తెలిపాడు. కాన్పూర్‌లో 4వ రోజు ఆట ముగిసిన తర్వాత విలేకరుల సమావేశంలో మోర్కెల్ మాట్లాడుతూ రోహిత్–గంభీర్ కాంబినేషన్‌పై ప్రశంసలు కురిపించాడు.'మ్యాచ్‌ను చాలా వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మేం నిర్ణయించాం. జట్టును ముందుండి నడిపించాల్సిన మంచి లీడర్ కావాలి. రోహిత్ శర్మ అందుకు సరిగ్గా సరిపోతాడు. గతంలో అతడు ఇలాంటివి ఎన్నోసార్లు విజయవంతంగా చేశాడు. ఈ టెస్టులోనూ అదే పాటిస్తున్నాడు. రోహిత్ తాను ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్‌గా మలిచి.. తమ ఉద్దేశం ఏంటో చెప్పకనే చెప్పాడు. కొత్త బంతి ఎంత ప్రమాదకరమో తెలిసిందే. అయినా రోహిత్, జైస్వాల్ అదరగొట్టారు. దూకుడుగా ఆడాలంటే ముందుగా కెప్టెన్ కూడా అదే భావనతో ఉండాలి. అప్పుడే జట్టులోని ఆటగాళ్లలో స్ఫూర్తి కలుగుతుంది. ఫీల్డింగ్‌లోనూ రోహిత్ ప్రదర్శన అద్భుతం. జట్టులో భయం అనేది దరిచేరకుండా చేయడంలో గంభీర్‌తో పాటు కెప్టెన్‌గా రోహిత్ సఫలమయ్యాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రత్యర్థికి తలొగ్గకూడదనే లక్ష్యంతోనే రోహిత్ ఉంటాడు' అని మోర్నీ మోర్కెల్ అన్నాడు.


GS9TV తెలుగు

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811

9703024024

# నిన్నెవరూ మ్యాచ్ చేయలేరు..

# 'అన్‌మ్యాచ్‌బుల్'

## - రామ్‌చరణ్‌కు సమంత కితాబు




హీరో రామ్‌చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్ నుంచి తాజాగా 'రా మచ్చా మచ్చా..' అంటూ రెండో పాట విడుదలైంది. ఈ పాట ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఈ క్రమంలో పాటలో రామ్‌చరణ్ డ్యాన్స్‌పై ఉపాసన, సమంతలు ప్రశంసలు కురిపించారు. రామ్‌చరణ్ తన పాటను షేర్ చేస్తూ.. 'ఈ భారీ పాటను నేను ఆనందించినట్లు.. మీరూ ఆనందిస్తున్నారని ఆశిస్తున్నా' అని రాశారు. ఈ పోస్ట్‌పై ఉపాసన స్పందిస్తూ.. మిస్టర్ సీ.. మీ డ్యాన్స్‌తో హై ఓల్టేజ్ పుట్టించారని రిప్లై ఇచ్చారు. ఇక, సమంత స్పందిస్తూ.. నిన్నెవరూ మ్యాచ్ చేయలేరు అంటూ.. 'అన్‌మ్యాచ్‌బుల్' అని పేర్కొన్నారు. దానికింద ఫార్మల్ ప్యాంట్, షర్ట్ ధరించి ఎవరు ఇలా డ్యాన్స్ చేయగలరు.. అంటూ రాసుకొచ్చారు. ఇదిలాఉండగా.. రామ్‌చరణ్ కథానాయకుడిగా, శంకర్ దర్శకత్వంలో 'గేమ్‌ఛేంజర్' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలోని 'రా మచ్చా మచ్చా'... పాటని సోమవారం విడుదల చేశారు. ఈ పాటకి తమన్ స్వరాలు సమకూర్చగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. నకాశ్ అజీజ్ ఆలపించారు. ఈ సినిమా క్రిస్మస్ సందర్భంగా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రంలో రామ్‌చరణ్‌తో కియారా అద్వానీ, అంజలి, ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, జయరామ్, నవీన్‌చంద్ర, ప్రకాశ్‌రాజ్‌తో పాటు పలువురు కీలక ప్రాతల్లో నటిస్తున్నారు.



# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబో


## - చిత్రంలో సప్తసరాగాలు దాటి.. ఫేం రుక్మిణి వసంత్



గ్లోబల్ స్టార్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీకి సీక్వెల్ కూడా రాబోతుంది. కాగా మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ 31 కూడా లాంఛ్ చేసి అభిమానులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పాడు. ఆగస్టులో హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ లాంచింగ్ ఈవెంట్ కూడా గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని 2026 జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఇప్పుడు రెండు వార్తలు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. ఈ చిత్రంలో సప్తసరాగాలు దాటి ఫేం రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని ఇన్‌సైడ్ టాక్.అంతేకాదు ఈ చిత్రం బంగ్లాదేశ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథతో ఉండబోతున్నట్టు ఇంకో వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. బంగ్లాదేశ్‌కు వలస వెళ్లిన తెలుగు వాళ్లకు అండగా నిలిచే పాత్రలో తారక్ కనిపిస్తాడట. మొత్తానికి ప్రశాంత్ నీల్ పాన్ ఇండియా ప్రేక్షకులకు రీచ్ అయ్యేలా సినిమాను సిద్ధం చేస్తున్నాడని తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. ఈ క్రేజీ వార్త అఫీషియల్ కానప్పటికీ మూవీ లవర్స్, ఫ్యాన్ మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు.

# ప్రభాస్ మూవీలోకి మిథున్ చక్రవర్తి






సలార్', 'కల్కి' సినిమాల సక్సెస్‌తో రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రభాస్ నెక్ట్స్ లైనప్‌తో కూడా ఫ్యాన్స్ ఖుషీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో సీతారామం చిత్రంతో నేషనల్ వైడ్‌గా క్రేజ్ సంపాదించుకున్న డైరెక్టర్ హను రాఘవాపుడితో ఓ సినిమా చేయనుండటం ఫ్యాన్స్‌కి మరింత కిక్కునిచ్చింది. ఫౌజి వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇప్పటికే ఈ సినిమాలో యూట్యూబ్ సెన్సేషన్ ఇమాన్వి ఇస్మాయిల్ తో పాటు లెజండరీ నటి జయప్రద నటించనుడటంతో సినీవర్గాలల్లో మూవీపై మరింత ఇంట్రెస్ట్ పెరిగింది. తాజాగా మరో లెజెండ్ ఈ సినిమాలో నటిస్తున్నట్లు నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ప్రకటించడటంతో ఫ్యాన్స్ మరింత సంబరపడిపోతున్నారు. ఇటీవల రిలీజైన 'కల్కి 2898 సినిమాలో బాలీవుడ్ సూపర్ స్టార్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ ప్రభాస్ కోసం నటించి మెప్పించాడు. కేవలం యాక్ట్ చేశాడన్నట్లు కాకుండా సినిమాకే ఆయువు పట్టులా వ్యవహరించి తన యాక్టింగ్ ఇంప్యాక్ట్ చూపించాడు. తాజాగా భారతదేశ చలన చిత్ర రంగంలో అత్యున్నత పురస్కారమైన దాదాసాహెబ్ పాల్కే అవార్డ్ పొందిన మిథున్ చక్రవర్తిని హను రాఘవపూడి ఫౌజి సినిమా కోసం కాంటాక్ట్ అయ్యారు. ఆయన కూడా ఈ ప్రాజెక్ట్ కి ఓకే చెప్పేశారు. దీంతో మరోసారి ఇంకో బాలీవుడ్ లెజెండ్ ప్రభాస్ సినిమాలో కీలకం కానున్నాడు. గతంలో 'గోపాల గోపాల' చిత్రంలో నెగిటివ్ షేడ్స్‌లో తన నటన ప్రావీణ్యంతో తెలుగు ప్రజలకు ఆయన పరిచయమే. గోపాల గోపాల ఒరిజినల్ వెర్షన్ ఓ మై గాడ్ మూవీలోను ఇదే పాత్రలో ఆయన నటించి అవార్డులు సాధించారు. అలాగే దేశంలోనే మూడో అత్యున్నత పురస్కారం పద్మభూషణ్‌తో పాటు 3 నేషనల్ అవార్డులు, రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సాధించారు. కాగా ఈ సినిమాకి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా సుదీప్ ఛటర్జీ సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.












Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written